REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | శుక్రవారం 22-1-60

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామా నాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 4

## "పరిశ్రమల శాఖలో నేను ప్రాథమిక పాఠశాల విద్యార్థిని"- మంత్రి శ్రీ సుబ్బారెడ్డి

21 తేది సాయంకాలం పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి గారు తన గౌరవార్థం చేసిన తేనీటివిందు సందర్భంలో, నెల్లూరు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పరచవలసిందిగా చేసిన విజ్ఞప్తిని ప్రస్తావించి, మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు తాను పరిశ్రమల శాఖకు ప్రాథమిక పాఠశాల విద్యార్థినని, ఆ శాఖలో తాను ఓ-న-ల నుండి నేర్చుకోవలసి వున్నదని, శ్రీ తిక్కవరపు రామరెడ్డి, లక్ష్మీనరసారెడ్డి ప్రభృత మండల పెద్దలు ఒక కమిటీగా ఏర్పడి, జిల్లాలో స్థాపించదగిన పరిశ్రమలనుగూర్చి ఆలోచించి సూచించగలిగితే తాను వాటిని అమలు జరుపుటకు ప్రయత్నించగలనని చెప్పారు.

# మునిసిపాలిటీ ఒక చిన్న ప్రభుత్వంగా వుండాలె

# కౌన్సిలుకు విస్తృతాధికారాలు: ఉద్యోగులకు అధిక వేతనాలు

## 'నెల్లూరు మంచినీటి, మురుగునీటి పథకాలకు ధనాభావం వుండదు'

### సభలు-సన్మానాలు-సత్కారాలు; విందులు, వినోదాలు: శ్రీ ఎ.సి. మంత్రిత్వానికి నెల్లూరులో ఆనందం

మంత్రిగా శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి ప్రథమ నెల్లూరు రాక ఆనందోత్సాహాలను కల్గించింది. వారు నెల్లూరులోవున్న మూడు రోజుల టవునులో జరిగిన సభలు, సన్మానాలు, సత్కారాలకు; విందులు, వినోదాలు, లెక్కలకు మేరలేదు. వచ్చినక్షణం మొదలు పిడిన నిముషం వరకు అభిమానులు అనుయాయులు కురిపించిన ప్రేమాభిమానాలలో మునిగితేలి, 22 తేది మధ్యాహ్నం హైదరాబాదు బయలుదేరి పోయారు.

శ్రీ సుబ్బారెడ్డిగారు 19 తేది మధ్యాహ్నం తిరుపతినుండి నెల్లూరు వచ్చేశారు. దారిలోనే కౌన్సిల్ సభ్యులు శ్రీ పాన్నలూరు వీరరాఘవరెడ్డిగారు గూడూరులో మంత్రిగారిని ఆపి, మంచి విందు కుడిపి, నెల్లూరుకు సాగనంపారు. గూడూరులో జరిగే విందులలో యిది కస్తీలేని కాంగ్రెస్ విందు అన్నారు పాల్గొన్న పెద్దలు. మంత్రిగా శ్రీ సుబ్బారెడ్డిగారికి స్వమండలంలో జరిగిన ప్రథమవిందు శ్రీ వీరరాఘవరెడ్డిగారిది.

#### కౌన్సిలర్ల సన్మానం

19 తేది సాయంకాలం మునిసిపల్ కౌన్సిలర్లు, మునిసిపల్ వాటర్ వర్క్సు వనంలో ఘనమైన సన్మానం జరిపారు. శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు అధ్యక్షత వహించారు. వైస్ చైర్మన్ శ్రీ మహబూబ్‌ఖాన్ గారు శ్రీ సుబ్బారెడ్డిగారికి అముద్రిత స్వాగతపత్రాన్ని చదివి సమర్పించారు.

సభాధ్యక్షులు శ్రీ రామరెడ్డిగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు - "పట్టణానికి సంబంధించిన ప్రతివిషయంలో ముఖ్యమైన పాత్ర వహించే శ్రీ సుబ్బారెడ్డి హైదరాబాదు పోతున్నారు. నేను ఛైర్మన్ గా వుండగా పట్టణ జనాభా 24 వేలు మాత్రమే. కాని సుబ్బారెడ్డిగారి పాతికేళ్ల పరిపాలనలో టవును ఎంతో అభివృద్ధి చెందింది. జనాభా లక్షకు పెరిగింది. మునిసిపాలిటీ ఫస్టుగ్రేడ్ అయింది. పౌరులకు ఎన్నో సౌకర్యాలు లభించినవి.



మంచినీటివసతులు, భూగర్భ మురుగునీటి పారుదల పథకాల అమలు జరుగుతున్నవి. సుబ్బారెడ్డిగారిలోని నిపరీతమైన పట్టుదల, శ్రద్ధలే యీ అభివృద్ధికి కారణం. ప్రస్తుతం యివ్వబడిన పరిశ్రమలశాఖ వారికి తగిందిగాదు. అది వారి ప్రతిభకు, వుత్సాహశక్తికి తక్కువేమోననిపిస్తుంది. పరిశ్రమల మంత్రిగా శ్రీ సుబ్బారెడ్డిగారు నెల్లూరు జిల్లాలోని మైకా, ఉప్పు మున్నగు పరిశ్రమలను అభివృద్ధిచేయవలెను"

రామరెడ్డిగారి అనంతరం, మునిసిపల్ కౌన్సిల్ లో ప్రతిపక్ష నాయకుడు శ్రీ రేబాల పాటి అనంతరామయ్యగారు మాట్లాడారు. శ్రీ సుబ్బారెడ్డిగారి హయాంలో నెల్లూరు మునిసిపాలిటీ ప్రత్యేకస్థానాన్ని సాధించిందంటూ, సుబ్బారెడ్డిగారు పట్టణానికి నిత్యంగా సేవచేశారని, దానిని "నేనుగూడా అంగీకరిస్తూ కొనియాడుతున్నాను" అన్నారు శ్రీ అనంతరామయ్య. సుబ్బారెడ్డిగారు యీ దఫా మునిసిపాలిటీకి పోటీచేయనని చెప్పినప్పుడు, ప్రస్తుతం ఛైర్మన్ గా వుండదగిన వ్యక్తి శ్రీ సుబ్బారెడ్డిగారొక్కరేనని తాను వెంకటప్పయ్యగారికి ఆ నాడు చెప్పానని, దానిని యిప్పుడు వెల్లడిస్తున్నానని శ్రీ అనంతరామయ్యగారన్నారు. "సుబ్బారెడ్డిగారిలో

—కొరవ 6 వ పేజీలో

## హైదరాబాదు లేఖ

### పాలనానిర్వహణలో పాతమంత్రుల అలవాట్లు: క్రొత్తమంత్రుల పోకడలు

తిరుపతి దేవుడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవినాభావ సంబంధం ఏదో వుంది. బెజవాడ గోపాలరెడ్డి గారికి ఇలాంటినమ్మకం వుందో లేదో మనకు తెలియదు. వుంటే 1956 లో ముఖ్యమంత్రి పదవి విషయం తేల్చడం శ్రీ వెంకటేశ్వరునికి సంకటంగానే పరిణమించేది. సంజీవరెడ్డిగారు మూడు నాలుగుసార్లు దర్శిస్తామని మొక్కుకున్నారట. ఇప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడుగా కూడా తమ నిశ్చయాన్ని ఆయన మార్చుకోలేదు.

సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా పదవీస్వీకారణచేసిన వెంటనే చేసిన మొదటిపని నలుగురు సహచరులు — అల్లూరి, పట్టాభిరామారావు, పిడతల రంగారెడ్డి, ఎ. సి. సుబ్బారెడ్డిగార్ల వెంట తిరుపతి ప్రయాణించడం.

క్రొత్తమంత్రులు ఇప్పుడిప్పుడే రాజధానికి తిరిగివచ్చి, సెక్రెటరియేటులో తమగదులు, సిబ్బంది, ఇత్యాదిగా చూసుకుంటున్నారు. శాఖల బాధ్యతలు ఇప్పుడు ఆరంభించినా వాటిని ఏంచేయాలో ఇంకా ఆలోచిస్తున్నారు.

పిడతల రంగారెడ్డిగారు ఉదయం పదిన్నరనుంచి సాయంత్రం 5 వరకు, గుమాస్తాలవలెనే ప్రతినిత్యం సెక్రెటరియేటుకు రావాలని నిశ్చయించుకున్నామని చెప్పారు. ఇందువల్ల పనులు కాస్త త్వరితంగా జరుగవచ్చును. ఆఫీసు ఆఫీసులో పనిచేసేవారికి మంత్రుల క్రొత్తపద్ధతులు ప్రేరణకారిగా వుండవచ్చును.

—కొరవ 12-వ పేజీలో

ఫోను : 280. | గ్రామ్సు : నిర్మల.

నిర్మల

| | | |
|---|---|---|
| స్పెషల్ వక్కపొడి | 1 వీశ | రూ. 12—00 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | 1 పౌ. | 3—25 |
| స్పెషల్ కాఫీపొడి | 1 పౌ. | 3—50 |
| హోటల్ స్పెషల్ | 1 పౌ. | 3—25 |

అన్నిరకముల కాఫీ గింజలు - ఆధునాతనమైన ఫాన్సీసామానులు సరసమైన ధరలకు దొరకును.

నిర్మలా కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

# సమితుల వార్తలు

## దర్శి సమితి కమిటీలు


ఈ సమితి స్టాండింగు కమిటీల ఎన్నిక 6 తేదీ ఏకగ్రీవంగా జరిగిపోయింది. సమితి అధ్యక్షులు శ్రీ రావిపాటి మహానంద గారు పీఠం నిర్వహించారు. ఎన్నికైన సభ్యుల వివరం:—

వ్యవసాయం:— అన్నపాల భీమయ్య, ఆయినవోలు నాగయ్య, బెల్లం పుల్లయ్య, రాయని వెంకటసుబ్బయ్య, గొట్టిపాటి రామలింగయ్య, ఆయిలూరి రామిరెడ్డి.

సహకారము:— మస్తానంపూడి దస్తగిరి, దరింగి చినవాగయ్య, గుద్దేటి పిచ్చిరెడ్డి, అల్లు పుల్లయ్య, యం. గఫూర్ బేగు, పోతం శెట్టి వరదయ్య.

విద్య:— శింగంశెట్టి చినఅంకయ్య, శింగంశెట్టి సుబ్బారావు, కడియాల సుబ్బరామయ్య, గొట్టిముక్కల లక్ష్మయ్య, యేరువ గంగిరెడ్డి, అలవాని సుందరమ్మ.

—కొరవ 11వ పేజీలో



శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి తన అమెరికా పర్యటనలో కొలంబియా టవున్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించినప్పటి చిత్రం. మొదటవరుసలో ఎడమనుండి ఐదవవారు శ్రీ వేణుగోపాలరెడ్డిగారు




# కప్పరాళ్లతిప్ప దొంగలు

## వీరినుండి తమ ఆస్థిపాస్తులకు రక్షణ కల్పించ వలసిందిగా పోలీస్ వున్నతాధికారికి వినతి

కావలి తాలూకాలోని కప్పరాళ్ళతిప్ప పాలెపుగాళ్లలో గజదొంగల శిబిరం. స్వాతంత్ర్యానంతరం శిబిరాన్ని రద్దుచేసి, పొలాలు పెట్టి, యితర వసతులు కల్పించి ప్రభుత్వం చేస్తున్న సంస్కరణ కృషి అంతా వృధా అవుతున్న దేమో ననిపిస్తున్నది. దొంగలు తమ వృత్తిని మానుకోలేదు. కలసికట్టుగా, సుసంఘటితంగా వీరు దొంగతనాలు సాగిస్తూనే వున్నారు. ఇటీవల యిచ్చట ఒక టి. వి. యస్. లారీ డ్రైవరును దారిదోపిడి చేయడంకూడా జరిగింది. హరిజనుల ఆస్తిపాస్తులకు రక్షణలేకున్నదని, వెంటనే చర్యతీసుకో వలసిందిగా బోగోలు, కాట్రాయపాడు, చింతలగిరివారి ఖండ్రిక గ్రామస్థులు రాష్ట్ర పోలీసు శాఖాధికారికి ఒక నివేదిక పంపారు.

జిల్లా సూపరింటెండెంటుగారు శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నాము. —ఓ. వి.

## ఇట్లనేనా మద్యనిషేధాన్ని అమలు జరిపేది?

కోవూరు తాలూకా చౌకచర్ల లో సారాయివృత్తి విచ్చలవిడిగా జరుగుతున్నది. దీనిని అరికట్టుటకు పోలీస్ చిత్తశుద్ధితో ప్రయత్నించడంలేదు. నేను యిదివరలో పోలీస్‌కు సాయంచేసి ఒకకేసు పట్టించియున్నాను. మొన్న 5 తేదీ, నేను మరొక ఇద్దరు మిత్రులతో కొడవలూరు పోలీస్ స్టేషనుకు పోయి ఒక ప్రొహిబిషన్ కేసు పట్టుకొనుటకు రమ్మని కోరగా, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, మా గ్రామములో పార్టీలున్నవని, అందువల్ల వచ్చుటకు వీలు లేదని చెప్పి రా నిరాకరించారు. పార్టీలున్న గ్రామములో మద్యనిషేధ చట్టం వుల్లంఘించ బడుతున్నా ప్రవేశించ కూడదని ప్రభుత్వం నిర్దేశించిందా? లేక కోరిక కారణ మేమైనా వున్నదా? మేము ఎంతో వుత్సాహముతో ప్రాగుడు నిరోధానికి పాటుపడ బోతే, యీ విధంగా నిరుత్సాహం కలిగింది. అరికట్టవలసిన పోలీస్ యీ విధంగావుంటే, ప్రజాసహకారం ఎట్లా వస్తుంది? పోలీస్ వున్నతాధికార్లు దీనిని గమనించవలెను.

—మానస రెడ్డి వెంకటసుబ్బయ్య

## వేణుగోపాలరెడ్డిగారికి సన్మానాలు

అమెరికా, జపాను వగైరా దేశాలలో ఆయిదు మాసాలపాటు పర్యటించి స్వదేశం వచ్చిన శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి గారికి 9, 10, 11 తేదులలో తడ, చిలమత్తూరు, నెదురుపాకం, ఇత్తలవల్లం, రాచకండ్రిగ మున్నగు గ్రామాలవారు సన్మానించారు. వేణుగోపాలరెడ్డిగారు అన్ని సన్మాన సభలలో ఆ దేశాలలోని వ్యవసాయాన్ని గూర్చి వివరించిరి. —ఓ. వి.

## మంగలదొరువు టీచరు

మారిపోయిన టీచరు శ్రీ యీదాటి వెంకటరమణయ్యగారికి కరణం శ్రీ పెంచల నరసింహయ్యగారి యింటిలో తేనీటివిందు వీడ్కోలు సభ జరిగినవి. వైద్యుడు రమణారెడ్డి టీచరు రమణయ్యను అభినందిస్తూ మాట్లాడారు. శ్రీ పుండరీకాక్షయ్య వందనసమర్పణం చేశారు.

—పేరుతేని కార్డు.

## మహాముడూరు

పెన్న పొరంబోకు వివాదం గ్రామంలో రైటింగుకు దారితీస్తుందా అనిపిస్తుంది. రివిన్యూ అధికార్లు, పోలీసు దీని న్యాయంగా పరిష్కరించి శాంతిని కాపాడవలెను.

—లక్కు పిచ్చిరెడ్డి

## వావింటిపర్తి పిర్యాదు

అశోకవనేమా శీఘ్రమైనది. వ్రాసిన మీరె వరో, ఆ అశోకవనంలో యదార్థమెంత వున్నదో తెలియదు. న్యాయంగా విచారించనిదే ప్రకటించలేము. —స. జ. రై.

## బ్రాంచి పోస్టుమాస్టరు అరెస్టు

కావలితాలూకా గుడ్లదొన పోస్టుమాస్టరుగా పనిచేస్తున్న శ్యాగాని వెంకటనరసయ్య గారిని, ఆ తెమ గ్రామమునసబుగా వున్న స్వరు ప్రభుత్వ ద్రవ్యాన్ని అపహరించాడనే కారణంతో, 9 తేది అరెస్టుచేసి జామీనుమీద విడుదలచేశారు. —ఓ. వి.

## సాతు మోహపూరు

యిప్పటివరకు అభివృద్ధి అనేది ఎరుగని యీ గ్రామం, యిప్పటి అధ్యక్షుని హయాంలోనైనా అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నారు ఐదుట గ్రామంలో పుట్టోగం చేసుకుంటున్న ఆ గ్రామవాసి ఒకరు.

# కనుపూరుకాల్వ క్రింద పారుదల కాగల చెఱువులు

ఈ క్రింది 90 చెఱువులకు కనుపూరుకాల్వ నీరు సరఫరా చేయగలరు.

గొల్లకందుకూరు పెద్దచెఱువు, కల్లేటి, పెరేళ్ల చెఱువు, పాత మోపూరు పాతచెఱువు, పాత మోపూరు కొత్తచెఱువు, ములుమూడి చెఱువు, కసుమూరు చెఱువు, తుమ్మగుంట ఆరా చెఱువు, చౌకమూడి చిన్న చెఱువు, ఒడమామూడి పెద్దచెఱువు, బుడంగుంట, పోతిరాజుగుంట, యిల్లుకుంట, వీరన్నకనుపూరు పెద్దచెఱువు, వెంకటాచలం చెఱువు, కాకి మేకులగుంట, గురివిందపూడి చెఱువు, ఇడిం పల్లి ఆర చెఱువు, తూమిడిగుంట, కాకర్ల గుంట, కోటి రాజుగుంట, కొండమపూడి చెఱువు, చెముడుగుంట, గంగిరెడ్డిగుంట, పూరింగుంట, బింగాల చెఱువు, కోమటిగుంట, గొలగమూడి పడమట చెఱువు, కంచెపల్లి చెఱువు, కురిచర్ల పెద్ద చెఱువు, బండారి చెఱువు, బ్రాహ్మణ చెఱువు, కురిచర్లపూడి పాత చెఱువు, కురిచర్లపూడి క్రొత్త చెఱువు, నడిమి చెఱువు, అనుమానపల్లిపాడు చెఱువు, కాకటూరు క్రొత్త చెఱువు, గొల్లకందుకూరు కాలవగుంట, కంకర కుంట చెఱువు సర్వాపురము, కోమటిగుంట, కొరుపల్లిపాడు చెఱువు, నెం. 4. మన్నవర ప్పాడు చెఱువు, కొమ్మపూడి ఎర్రిచెఱువు,

—కొరవ 8వ పేజీలో